నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం 06 ఫిబ్రవరి 2025 www.navatelangana.com

సీఐటీయూతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం



- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బి యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు
- వివిధ కార్మిక సంఘాల నుంచి సీఐటియులో చేరిక

నవతెలంగాణ-పటాన్‌చెరు : సీఐటీయూతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బి యూని యన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో బుధవారం జరిగిన కార్యక్ర మంలో కిర్బీ పరిశ్రమకు చెందిన వివిధ కార్మిక సంఘాల నాయకులు చుక్క రాములు సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఐటీ యూతోనే కార్మికుల సమస్యలూ పరిష్కారం అవుతాయనే నమ్మకం కార్మికుల్లో ఉన్నదన్నారు. కిర్బీలో వరుసగా మూడు సార్లు గెలవడం, రెండు చారిత్రత్మక వేతన ఒప్పందలు పూర్తి చేసిన చరిత్ర సీఐటీయూదేనిని అన్నారు. కీర్బీ పరిశ్రమలో భవిష్యత్తులో మంచి వేతన ఒప్పందం సాధించుకుందా మన్నారు. కీర్బీ పరిశ్రమలో రాబోయే ఎన్నికల్లో కూడా సీఐటీయూను భారీ మెజారిటితో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య, జనరల్ సెక్రెటరీ వైఎస్ రాజు, మల్లేశం, తలారి శీను, ఏడుకొండలు, లక్ష్మణ్, లకన్ ,రాము లు, జైపాల్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ విద్యుత్ డీఈ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ 2025 సంవత్సరానికి సంబం ధించిన నూతన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ ఏడి టి.శ్రీనివాస్ బుధవారం డైరీని, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, టీవీఏసీజెఏసి జిల్లా చైర్మన్ బి.ఎస్.స్వామి, హనుమంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చటి పల్లెల్లో.. చెత్త కుంపటి





- గత ప్రభుత్వంలోనే వ్యతిరేకించిన ప్రజలు
- డంపింగ్ యార్డ్ పనుల కోసం పల్లెల్లో పోలీస్ పహారా
- గ్రామాల్లో 144 సెక్షన్ పెట్టి భయబ్రాంతులకు గురి
- నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, నాయకుల అరెస్టు
- పట్నం చెత్తను తెచ్చి పల్లెల్లో పోయొద్దంటున్న స్థానికులు
- ప్రజల అభిప్రాయాకు బిన్నంగా చెత్త డంపింగ్ పెట్టొద్దు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ చెత్తను తెచ్చి పోసేందుకు సంగారెడ్డి-మెదక్ జిల్లాలోని సరిహద్దుగా ఉన్న ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ఎంచుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పారానగర్ భూముల్లో చెత్త డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రతిపాదించారు. అప్పట్లో స్థానిక గ్రామాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అప్పటి ప్రభుత్వం వెనకడుగేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా ముందడుగేసింది. చెత్త డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించుకున్న ప్రభుత్వం అధికారుల్ని రంగంలోకి దించింది. దీంతో జీహెచ్‌ఎంసీ అధికారులు వేలాది మంది పోలీసుల బందోబస్తు మధ్య డంపింగ్ యార్డ్ పనులు చేపట్టేందుకు పూనుకున్నారు. దీంతో స్థానిక గ్రామాల ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారి తీశాయి.

పచ్చటి పల్లెల్లో చెత్త కుంపటి

పచ్చటి పాడి పంటలు పండే పల్లెల్లో చెత్త కుంపటిని పెట్టేందుక పాలకులు సిద్ధమయ్యారు. గుమ్మడిదల మండలంలోని చుట్టుపక్కల గ్రామాలన్నీ వ్యవసాయాధారితంగా ఉన్నాయి. పాడి పరిశ్రమ, వ్యవసాయ పంటలు, కూరగాయల సాగు అధికంగా ఉంటుంది. నల్లవల్లి జీపీ పరిధిలోని పారానగర్‌లోని అటవీ భూముల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌లో పోగవుతున్న లక్షలాది మెట్రిక్ టన్నుల చెత్తను ఏరి తెచ్చి పారానగర్ ప్రాంతంలోని భూముల్లో పోస్తారు. డంపింగ్ యార్డ్‌లో వేసే తడి, పొడి చెత్తను తగుల పెడతారు. పట్నంలో రోజువారిగా పోగయ్యే తడి, పొడి చెత్తంతా తెచ్చి డంపింగ్ యార్డులో వేయడంతో గుట్టలు గుట్టలుగా పేరుకుపోతుంది. తగులబెడితే రోజుల తరబడిగా పొగ రగులుతునే ఉంటది. చెత్త కాల్చడంతో వచ్చే దుర్గందమైన పొగ గాటు, భరించలేని వ్యర్థాల దుర్వాసనతో స్థానిక ప్రాంతమంతా కాలుష్యమవుతుంది. చెత్త డంపింగ్ యార్డులో పోసే చెత్త వ్యర్తాలు వర్షంలో తడిసి వరద నీటితో వ్యర్థాలు కలుస్తాయి. అట్టి వర్థాలతో కూడిన వరద నీరంతా దిగువన ఉన్న నర్సాపూర్, రాయరావు చెర్వుల్లో కలుస్తుంది. అలా చెర్వు నీరు కలుషితం కావడంతో చెర్వుల్లో చేపల పెంపకం లేకుండా పోతుంది. చెర్వు నీటితో సాగు చేసే వరి, చెరకు, ఉల్లి, వివిద రకాల కూరగాయలు, పండ్ల తోటలు, పాడి పశు వులు, మేకలు, గొర్రెలు, కోళ్ల వంటి పెంపకం కూడా కాలుష్యకారకంగా దెబ్బతిని పోతాయని స్థానికులు పేర్కొంటున్నారు. విషవాయులు, వ్యర్థ జలాలతో గుమ్మడిదల, నర్సాపూర్ ప్రాంతంలోని పది ఇరవై గ్రామాల వరకు కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

డంపింగ్ యార్డు వద్దంటున్న స్థానికులు

పారానగర్ ప్రాంత భూముల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దంటూ స్థానికులు కోరుతున్నారు. నల్లవల్లి గ్రామం సమీపంలో ఉన్న పదిపదిహేను గ్రామాల ప్రజలు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, జీహెచ్‌ఎంసీ అధికారుల్ని కలిసి విన్నవించారు. అయినా ప్రభుత్వం డంపింగ్‌యార్డు పెట్టేందుకు ముందుకు రావడంతో బుధవారం పెద్ద ఎత్తున ప్రజలు వ్యతిరేకించారు. వేలాది మంది ప్రజలు వద్దంటున్నా డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే న్యాయపరంగా కూడా పోరాడుతామని పలువురు పేర్కొన్నారు. బీఆర్ఎస్, సీపీఐఎం, సీపీఐ, బీజేపీలతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సైతం డంపింగ్ యార్డు వద్దంటున్నారు.

పోలీస్ పహారాతో తీవ్ర ఉద్రిక్తతలు

డంపింగ్ యార్డు వ్యవహారంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అతిగా వ్యవహరించారు. పది వేల మంది పోలీసుల్ని పారానగర్ చుట్టుపక్కల ప్రాంగాల్లో మోహరించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆయా గ్రామాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు బయటికొచ్చి ఆందోళన చేయకుండా అర్ధరాత్రి నుంచే ముందస్తు అరెస్టులు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇతర నాయకుల్ని అరెస్టు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కొందరు యువకులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది.

పట్నం చెత్తంతా తెచ్చి పచ్చటి పల్లెల్లో పోస్తామంటున్న ప్రభుత్వం. పచ్చటి పాడిపంటలతో బతుకుతున్న ఊర్లల్లో చెత్త కుంపటి పెట్టొద్దంటూ ప్రజల నిరసన. వేల మంది పోలీసులు మోహరించి డంపింగ్ పనులు షురూ చేస్తున్న అధికారులు. డంపింగ్ యార్డ్ పెట్టొందంటూ నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వివిద పార్టీల నాయకుల అరెస్టులు. చావో రేవో తేల్చుకుంటామంటూ సెల్ టవర్ ఎక్కిన స్థానికులు. పారానగర్ డంపింగ్ యార్డ్ వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం చెత్త డంపింగ్ యార్డ్‌ను పెట్టేందుకు ముందడుగు వేయడం సరైంది కాదని విపక్షాలు మండి పడుతున్నారు.

డంపింగ్ యార్డు వల్ల కాలుష్య ప్రమాదం: సీపీఐ(ఎం)

పారానగర్ భూముల్లో చెత్త డంపింగ్ యార్డు పెట్టడం వల్ల కాలుష్య ప్రమాదం వాటిళ్లుతుందని పటాన్‌చెరు ఏరియా సీపీఐ(ఎం) కార్యదర్శి నాగేశ్వర్‌రావు, నర్సాపూర్ ఏరియా కార్యదర్శి కడారి నాగరాజు పేర్కొన్నారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా డంపింగ్‌యార్డు పెట్టడం సరైందికాదన్నారు. జన జీవనాన్ని ధ్వంసం చేసే డంపింగ్ యార్డ్‌ను నివాస ప్రాంతాలకు దూరంగా పెట్టాలి తప్ప వ్యవసాయం, ఇతర జీవనాధారాల్ని దెబ్బతీసేలా గ్రామాల మధ్య పెట్టొదన్నారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోం

హైదరాబాదు చెత్త మాకొద్దు

నర్సాపూర్‌లో అఖిలపక్ష నాయకులు రాస్తారోకో



నవతెలంగాణ-నర్సాపూర్ : హైదరాబాదు నుంచి చెత్తను తీసుకువచ్చి నర్సాపూర్ సమీపంలోనే అటవీ ప్రాంతంలో డంపు చేస్తూ కంపు లేపుతున్నారని, హైదరాబాద్ చెత్త మాకొద్దు అంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రాస్తారోక్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉండగానే ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గురువారం నర్సాపూర్‌లో బందు పాటిస్తామని వెల్లడించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో నర్సాపూర్ లో రాయరావ చెరువు నీరు కలుషితం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భావి తరాలకు హాని కలిగిస్తుందని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ నిర్వహించే బం వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, బిజెపి నాయకులు గోడ రాజేందర్, రమేష్ యాదవ్, యాదగిరి, రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందించాలి
- రాష్ట్ర రూరల్ వాటర్ సప్లై చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జోగిపేట

రానున్న వేసవి సీజన్లో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర రూరల్ వాటర్ సప్లై చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు సూచించారు. పుల్కల్ మండలంలోని ఈసోజీపేట గ్రామంలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ.. ప్రజలకు నీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మంచినీరు ప్రతిరోజు అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి సరాపరాలు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలు తీసుకో వాలని సూచించారు. మోటార్ పంపులు, రిపేర్లు, ముంద స్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించాలని ఆయన సూచిం చారు. ఏమైనా లోటుపాటులు ఉంటే సరిచూసుకోవాల న్నారు. ప్రజల అవసరాల మేరకు నీటిని అందించే బాధ్యత మనది అని గుర్తు చేశారు. వేసవి సీజన్లో అధికారులు ప్రజల కు అందు బాటులో ఉండి వారికి సేవలు అందించాలని సూచించారు. అనంతరం హున్నాపూర్‌లోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో సూప ర్డెంట్ ఇంజనీర్ రాఘవేందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు పాషా, నాగభూషణం, జోగిపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఎం.శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు ముదిరాజ్ జాతి కోసం పనిచేస్తాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు అధిక సంఖ్యలో గెలవాలి
- మెదక్ ఎంపీ కాంగ్రెస్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు
- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రాణం ఉన్నంత వరకు ముదిరాజ్ జాతి కోసం పనిచేస్తానని మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి నీలం మధు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో ముదిరాజుల సంకల్పయాత్ర సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా నీలం మధు హాజరై మాట్లాడుతూ ముదిరాజులు తలుచుకుంటే కానిదం టూ ఏదీ లేదన్నారు. ముదిరాజు జాతి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజులతో ఓ కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా ముఖ్యమంత్రిని కలిసి ముదిరాజుల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు. ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడతానన్నారు. ఏ పార్టీ కులగణన చేయలేదని, కుల గణన చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. అనంతరం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పార్టీలు వేరైనా జెండా ఒకటై ఉండాలని సూచించారు. వ్యక్తిగత పనుల కన్నా జాతి కోసం పని చేయాలని ఆయన సూచించారు. ఏ ప్రభుత్వం ముదిరాజులను గుర్తించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను గుర్తించి, తనను కార్పొరేషన్ చైర్మన్‌గా చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ముదిరాజ్ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేష్, నాయకులు ఆంజనేయులు, సంతోష్, మేఘమాల, సుజాత, సత్యం, వెంకటేష్, భోగ చంద్రశేఖర్, ఉప్పలపు అశోక్, గుర్రాల మల్లేశం, గుర్రాల అశోక్, కాసాని వీరేశం, ముదిరాజులు పాల్గొన్నారు..

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కండ్లకు నల్ల రిబ్బను కట్టుకొని నిరసన



నవతెలంగాణ-చేర్యాల

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కండ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లైన్స్‌కు వ్యతిరేకంగా కులగణన చేయకుండా ఏ విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తారని ప్రశ్నించారు. ఏ గ్రామంలో క్షేత్రస్థాయిలో ఏ కులాలు వెనుకబాటు గురయ్యాయో సరైన అధ్యయనం చేయకుండా ఏ కులాల జనాభా ఎంత ఉందో తేల్చకుండా వన్ మ్యాన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు తప్పుల తడక అని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన మాలలను తక్కువ చూపెడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలో కూర్చోబెట్టిన మాలలు కుర్చీ దింపడం తధ్యమని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకొని రాజ్యాంగ పరిరక్షణకై, రాజ్యాంగం బద్దంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు,గుస్క గోవర్ధన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పాకనాటి భాస్కర్, బుట్టి శ్రీనివాస్,కమలాపురం శేఖర్ పాల్గొన్నారు.

నాలా కన్వర్షన్ చేయకుండా నిర్మాణాలా?

వెంటనే చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-అమీన్‌పూర్

బీరంగూడ నుంచి కిష్టారెడ్డిపేట వెళ్లే ప్రధాన రహదారి వెంబడి నాలా కన్వర్షన్ లేకుండా వ్యవసాయ భూముల్లో పెద్దఎత్తున భారీ షెడ్లు నిర్మించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవా లని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసా య భూముల్లో భారీ షెడ్లు నిర్మాణం చేసి వైన్సులు, బార్లు, రెస్టారెంట్లు, క్రీడా ప్రాంగణాలు ఇలా అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నారన్నారు. వారి నుంచి ప్రభుత్వానికి రూపాయి ఆదాయం లేదని.. కానీ వాళ్లు లక్షల్లో ఆదాయాలు పొందు తున్నారన్నారు. ఇటు నాలా కన్వర్షన్ కోసం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా అటు మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా.. రూపాయి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతు న్నారన్నారు. సదరు వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాన్య మానవుడు చిన్న గుడిసె వేసుకుంటే అనుమతి లేదని కూల్చివేసే అధికారులు.. భారీ ఎత్తున షెడ్లు వేసి వ్యాపారాలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిం చారు. చిరు వ్యాపారం చేసుకునే వారు ఇంటి నిర్మాణం చేసుకొని చిన్న షెటర్ వేసుకుంటే అధిక పన్ను వసూలు చేసే మున్సిపల్ వారు.. అనుమతి లేదని ఇంటిని కూల్చే రెవెన్యూ అధికారులకు ఈ భారీ షెడ్లు కనిపించడం లేదా అన్నారు. వెంటనే అనుమతి లేకుండా నిర్మించిన షెడ్లను కూల్చి వేయాలని, వ్యాపార సంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరా స్వామి, జిలాని, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మదన్ లాల్ హత్య కేసును చేధించిన పోలీసులు

- హత్య చేసింది అతని అన్న కొడుకే
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్/శివ్వంపేట

గతంలో తన తండ్రి ప్రమాదవశాత్తు మరణించించ డానికి తన బాబాయ్ కారణమని భావించి అతన్ని అన్న కొడుకు అతి కిరాతకంగా మదన్ లాల్‌ను హత్య చేసిన కేసును పోలీసులు చేధించారు. హత్యకు గల కారణాలను తూప్రాన్ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరెడ్డి బుధవారం సీఐ రంగ కృష్ణ, శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డితో కలిసి విలేఖరులకు వెల్లడించారు. మండలంంలోని సామ్యతండాలో ఈ నెల 2న మాలోత్ మదన్ లాల్ ఇంట్లోనే హత్యకు గురయ్యాడని , అతన్ని హత్య చేసింది మృతుడు మదన్ అన్న కొడుకు మాలోత్ భరత్ సేన్, అతని స్నేహితుడు శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. మృతుడు మదన్ లాల్ అన్న తారాసింగ్ 2016లో ప్రమాదవశాత్తు మరణించగా అతని భార్య, పిల్లలు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం లింగాయిపల్లి తండాలో నివాసముంటున్నారు. తారాసింగ్ మరణానికి తమ్ముడు మదన్‌లాల్ కారణమని, భూముల విషయంలో కూడ మాకు అన్యాయం చేశాడని ఇరు కుటుంబాలకు గతంలో గొడవలు కూడ జరిగాయని తెలిపారు. ఇవన్నీ మనసులో పెట్టుకున్న నిందితుడు భరత్ ఎలాగైనా తన బాబాయ్‌ను చంపాలని పథకం వేసి తన స్నేహితుడైన నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామానికి చెందిన మ్యాకల నవీన్ కారులో ఇద్దరు ఈ నెల 2న సామ్యతండాకు వచ్చి బాబాయ్ మనం మాట్లాడుకుందామని ఇంట్లోకి వచ్చి రాగానే మృతుడు మదన్ లాల్‌ను భరత్ కాళ్లు పట్టి బలంగా లాగి కింద పడేసి వెంట తెచ్చుకున్న కత్తితో వీపు భాగంలో బలంగా నాలుగు పోట్లు పొడవగా, భరత్ స్నేహితుడు నవీన్ మృతుడిని గట్టిగా పట్టుకున్న తర్వాత మెడపైన గట్టిగా తొక్కడంతో మదన్ లాల్ చనిపోయాడని నిర్ధారిం చుకున్న తర్వాతనే నిందితులిద్దరూ కారులో పారిపోయారని తెలిపారు. తూప్రాన్ కాఫీ డే దగ్గర నిందితులు అనుమా నస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని విచారించగా నేరం అంగీకరించారని తెలిపారు. ఎంతో చాకచక్యంగా హత్య కేసును చేధించిన తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుక ర్ రెడ్డి, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ రాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబ సభ్యులకు బక్కి వెంకటయ్య పరామర్శ



నవతెలంగాణ-సంగారెడ్డి

మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. కాగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య బుధ వారం రోజున సత్య నారాయణ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరావ ర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. మనో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పెరమాళ్ళ నర్సింలు, నర్సింగ్‌రావు, తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- కార్మికులు, రైతులు, ప్రజా సంక్షేమం కోసం నిధులు పెంచాలి
- 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి
- కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిసస్తూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపుతో కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట బుధవారం నిరసన, ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లా డుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం లోకి వచ్చినా.. ఈ బడ్జెట్‌లో కూడా కార్మిక, రైతు, ప్రజా సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడం అన్యాయమ న్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ ఉన్నదన్నా రు. కార్మికుల కనీస వేతనం ప్రతిపాదనే లేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంప న్నుల మీద పన్నులు వేయకుండా పరోక్షంగా ప్రజలపై భారం పడే విధంగా ఈ బడ్జెట్ ఉందని వెంటనే సవరించి.. రైతు, ప్రజా, కార్మిక అనుకూల బడ్జెట్‌ను తయారు చేయా లని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చ ట్టాలను తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు అను కూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దు గురించి మాట్లాడ లేదని.. ఏప్రిల్ నుండి అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నదన్నారు. వాటిని కార్మిక వర్గం ఐక్యతతో అడ్డుకుం టామని హెచ్చరించారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలంటే కనీస వేతనాలు పెంచాలని.. సంక్షేమం కోసం ఆలోచిం చాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర, సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీకి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి ఇద్దరు బీజేపీ కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయా ్యరని విమర్శించారు. కేంద్రం బీజేపీ ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజల్లోకి కార్మిక వర్గంలోకి తీసుకెళ్లి ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి, రైతుసంఘం రాష్ట్ర నాయకులు జయరాజ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఏఐటీయూసీ కార్యదర్శి ప్రసాద్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య, కార్మికులు కొండల్ రెడ్డి, ప్రవీణ్, శివ, నరసింహారెడ్డి, వెంకట్రెడ్డి, అర్జున్ రెడ్డి, వీరేశం, ప్రేమ్, బాలరాజ్ వివిధ ప్రజాసంఘాల నాయకులు రైతులు కార్మికులు పాల్గొన్నారు.

గీతం నూతన వీసీగా డాక్టర్ ఎర్రోల్ డిసౌజా



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ)గా ప్రముఖ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞా వంతుడు, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ మెంట్ అహ్మదాబాద్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎర్రోల్ డిసౌజా నియమితు లయ్యారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ బుధవారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో ఈ విషయాన్ని సిబ్బందికి వెల్లడించి, నూతన- వీసీని అందరికీ పరిచయం చేశారు. డాక్టర్ డిసౌజా నియామకం పట్ల గీతం అధ్యక్షుడు శ్రీభరత్ తన హర్షాన్ని వ్యక్తంచేస్తూ.. 'ప్రొఫెసర్ డిసౌజాతో నా సంభాషణలలో, మా కొత్త దృక్పథంతో ఆయన ఎంత దగ్గరగా ఉన్నారో చూసి నేను ముగ్ధుడ య్యానని, మార్పు తీసుకురావడాని నిజాయితీ, కరుణలతో ముందుకు సాగే గీతం, అసాధారణమైన జ్ఞాన-ఆధారిత సంస్థ అవుతుందని, ముఖ్యంగా నిజాయితీ, కరుణ విలువల పట్ల ఆయన నిబద్ధత.. నేను ఎంతో గౌరవించే సూత్రాలు.. మమ్మల్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయి' అని వ్యాఖ్యానించారు. డాక్టర్ ఎర్రోల్ డిసౌజా ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్, ముంబై విశ్వవిద్యాలయంలో ఐఎఫ్ సీఐ చైర్ ప్రొఫెసర్‌గా, పారిస్‌లోని సైన్సెస్ పోలో ఇండియా చైర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఆయన పీహెచ్ డీ పట్టా, ముంబై విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో ఎంఏ పట్టాలను పొందినట్లు చెప్పారు. అక్కడ ఆయన విద్యా నైపుణ్యానికి గుర్తింపుగా కాశీనాథ్ ను త్రింబక్ తెలాంగ్ బంగారు పతకం లభించింది.తన విశిష్టమైన కెరీర్‌లో, డిసౌజా కొలంబియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ స్కాలర్‌గా, సిమ్లాలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో సీనియర్ ఫెలో వంటి వివిధ ప్రతిష్టాత్మక పదవులను నిర్వహించారు. ఆయన విస్తృతమైన పాలనా అనుభవంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ద్రవ్య విధానంపై సాంకేతిక సలహా కమి టీలో, నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్- రెండింటిలోనూ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. వెల్లూరులోని సీఎంసీ పాలక మండలిలో కూడా పాలుపంచుకోవడమే గాక, ఉదయపూర్ లోని శ్రమ్ సారథి డైరెక్టర్ల బోర్డులో పనిచేస్తున్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ లోని కమిటీలకు కూడా డాక్టర్ డిసౌజా సేవలు విస్తరించాయి. భారత ప్రణాళికా సంఘం, నీతి ఆయోగ్ కార్యకలాపాలలో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారని. జర్నల్ ఆఫ్ క్వాంటిటేటివ్ ఎకనావి క్స్, ఇండియన్ జర్నల్ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ సంపాదకీయ బోర్డుల్లో ఆయన పనిచేస్తున్నారు. డాక్టర్ డిసౌజా ఇటీవలి ప్రచురణ, 'కాన్సెప్చువలైజింగ్ ది యుబిక్విటీ ఆఫ్ ఇన్ఫార్మల్ ఎకానమీ వర్క్' విమర్శకుల ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. డాక్టర్ డిసౌజా దార్శనిక నాయకత్వంలో, గీతం అనువర్తిత విద్య, అనువాద పరిశోధనలో దాని ప్రభావాన్ని మరింతగా పెంచడం, నైపుణ్యం, కరుణ- రెండింటితో వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్క రించడానికి విద్యార్థులను శక్తివంతం చేయడం, ప్రపంచ స్థాయిలో సామాజిక పురోగతిని నడిపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

విద్యార్థులకు చట్టాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వట్‌పల్లి ఎస్‌ఐ విట్టల్ హాజరై మాట్లాడుతూ.. నేటి యువత విద్యార్థి దశలోనే చెడు వ్యసనాలకులు లోనై జీవితాలను నాశనం చేసుకుంటు న్నారన్నారు. అలా కాకుండా విద్యపై దృష్టి సారించి.. ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నేటి పౌరులే రేపటి తరాలకు బావి పౌరులని.. వీరే భవిష్యత్‌లో ప్రజాప్రతినిధులుగా, శాసనమండలి సభ్యులుగా అయ్యే అవకాశాలు ఉందన్నారు. కాబట్టి విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే సమాజంలో ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతా భావము కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయులు రంజిత్, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేయాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



తడి, పొడి చెత్తను వేరు చేయాలని.. లీకేజీ కారణంగా వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కాలనీ బాటలో భాగంగా మున్సిపల్ పరిధిలో రెండో వార్డు బీపీ కాలనీలో అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శానిటేషన్, వాటర్ సప్లై లీకేజీల ద్వారా నీరు వృథాకాకుండా చూడాలని అధికారులకు ఆదేశిం చారు. ఇంటి దగ్గరే తడి, పొడి చెత్త వేరు చేసి అందరు చెత్త ఆటోకు వేయాలని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, సూపర్వైజర్ శ్రీను, వాటర్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.



వర్ర కుంటపై నివేదిక ఇవ్వాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం


వర్రకుంటపై నివేదిక ఇవ్వాలని అధికారులను అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. బొల్లారం మున్సిపల్‌లో బుధవారం పర్యటించారు. 83 సర్వే నంబర్‌లో వర్రకుంట ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

కిషన్‌రావు అంత్యక్రియలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలం ఏస్గి గ్రామానికి చెందిన న్యాయవాది కిషన్ రావు అంత్యక్రియలు బుధవారం జరిగాయి. ఈ అంత్యక్రియల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, నాయకులు పి,.చంద్రశేఖర్‌రెడ్డి, రషీద్, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ న్యాయవాదులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. భౌతికదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

రిజర్వేషన్లపై టెన్షన్



కొండాపూర్ మండలంలోని గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందడి మొదలయ్యింది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండ డంతో.. ఇప్పటినుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో ప్రేమగా పలకరి ంపులు ప్రారంభించారు. రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందని.. ఎవరికి వారే ప్రచారాలు చేసుకుంటున్నారు. ప్రజలతో మమేకమై ఓట్ల రాజకీయానికి తెరలేపారు.

'పంచాయతీ'లో పెరిగిన ఆశావాహులు..

- నెగ్గేందుకు వ్యూహాలకు పదును
- ఇప్పటినుంచే ప్రజలతో మమేకం

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని 24 గ్రామ పంచాయతీలు, వార్డు మెంబర్ల ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈసారి పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? లేక కొత్త రిజరే ్వషన్లు ప్రకటించి మారుస్తారా! అనేదానిపై సంసిద్ధంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలను బట్టి వివిధ రాజకీయ పార్టీల నాయ కులు రిజర్వేషన్లను అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్ల విషయం తెలిస్తే గ్రామాల్లో పోటీ చేయడానికి రాజకీయ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉండాలా లేదా వేరే పార్టీలో జంప్ కావాలా అనే సంసిద్ధంలో కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు ఓటర్లను పలకరిస్తున్నారు. గ్రామకూడళ్ళలో, చాయ్ హోటల్ వద్ద పంచాయితీ ఎన్నికల విషయంపై జోరుగా చర్చించుకుం టున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచులుగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆ పార్టీలో నాయకులు స్థానిక సంస్థ పై ఎన్నికల జోష్ పెంచుకున్నారు. గతంలో సర్పం చులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలుగా ఎక్కువ మంది బీఆర్ఎస్‌కే చెందిన వారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసారైనా స్థానిక ఎన్నికలలో తమ కు పదవి యోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల పై ఆశలు పెంచుకొని వివిధ పార్టీల నాయకులు పార్టీల పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో ఆశావాహులు ఉన్నారు.

ఎవరికి కలిసోస్తుందో..

అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని ఆ పార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేండ్లు పాటు అధికారంలో ఉంటు ంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం కలిసొస్తుందని కాంగ్రెస్ లోని ఆశావాహులు ఉన్నా రు. ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక పోవడం వంటి అంశాలను ప్రజ ల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టు సాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ మద్దతుతో ఎవరెవరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు.



సిద్దేశ్వర స్వామి భూములను కాజేసేందుకు కుట్ర

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ పరిధిలోని సిద్దేశ్వర దేవాలయానికి సంబంధించిన భూములను కాజేసేందుకే ప్రభాకర్‌గౌడ్ కుట్ర పన్నుతున్నారని కే.సురేందర్ రెడ్డి ఆరోపించారు. దేవా లయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జహీరాబాద్‌లోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్నదని.. ఈ దేవస్థానికి భూమి కూడా అధికంగా ఉన్నదన్నారు. అయితే ప్రభాకర్ గౌడ్ అనే ఒక వ్యాపార వేత్త.. ఈ ఆలయ ఆస్తులు కబ్జా చేయాలని కుట్ర పన్నుతు న్నాడన్నారు. తాను ఫౌండర్ ఫ్యామిలీ చైర్మెన్‌గా ఉన్నానని తప్పుడు ఆర్డర్‌లు సంపాదించుకుని.. కమిషనర్ ఆఫీసు చుట్టు తిరుగుతున్నాడన్నారు. ఈ ఆలయానికి సంబంధించి దేవాదాయశాఖ వారు 1985లో చెనాయ స్వామి, 1998లో బోయని నర్సింహాలును మాత్రమే చైర్మెన్ గా చేశారన్నారు. కాబట్టి దేవస్థానం ఆస్తులను కాపాడాలని.. ప్రభాకర్‌గౌడ్ పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఈ విషయమై దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్, అధికారులకు ఇదివరకే తెలియజేశామన్నారు. ఈ సమావేశంలో డి.శ్రీనివా స్, శ్రీనివా స్ చారి, మాజీ టెంపుల్ చైర్మన్ బోయిని నర్సింలు ,గాల్‌రెడ్డి, పిరామన్న.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివాహా విందు వేడుకలో పాల్గొన్న నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలం పిచర్యాగడ్ గ్రామానికి చెందిన యం.లచ్చిరెడ్డి, మనుమడి వివాహా విందు వేడుక హైద రాబాద్ నగరంలోని ఆనంద కన్వెన్షన్‌లో మంగళవారం రాత్రి జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు,రామక్రిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మునిపల్లి

మద్యానికి బానిసై మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జరిగింది. ఏఎస్ఐ ఏసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మున్నూరు కృష్ణ(42) మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవాడు. ఇటీవలే మతిస్థిమితం కూడా కోల్పోగా.. వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదు. కాగా భార్య లక్ష్మి తన అక్క దగ్గరికి వెళ్లడంతో.. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎకసభ్య కమిషన్ రిపోర్ట్‌ను, బిల్లును వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మాలలకు వ్యతిరేకంగా ఏకపక్షంగా వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదిం చారని.. అందుకు వ్యతిరేకంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాల సంఘాల నాయకులు బుధవారం నిరస న తెలిపారు. రాజ్యాంగానికి విరుద్దంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగా.. ఆ తీర్పుకు విరుద్ధంగా ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. బిల్లును వెనక్కి తీసుకుని నిజంగా బడి మెట్లక్కని కుటుంబాలకు మేలు కలిగే విధంగా అనుభవపూర్వక వాస్తవిక డేటా సేకరించి.. కులవర్గీకరణ కాకుండా లబ్ధి చేకూరని వారికి ప్రాధా న్యత నిస్తూ ఉపవర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మహా నాడు జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం మాల, పటాన్చెరు డివిజన్ అధ్యక్ష లు మణి, కొండాపూర్ మండలం అధ్యక్షులు రవీందర్, ఉద్యోగ సంఘాల నాయ కులు అనంతయ్య, మొగులయ్య,లక్ష్మయ్య, త్మురం, నర్సిములు, యువజన సంఘాల నాయకులు ఉదయ్, సురేష్, సోషల్ మడియా ఇంచార్జి బేగరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆగివున్న బొలెరోను ఢీకొట్టిన బైక్.. యువకుడు మృతి

నవతెలంగాణ-మనూర్



(ఫైల్)

ఆగిఉన్న బొలెరో వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మనూర్ మండలం డప్పూరు చౌరస్తా వద్ద మంగ ళవారం రాత్రి జరిగింది. ఎస్సై శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తొర్నల్ గ్రామానికి చెందిన మాతప్పా(22) మంగ ళవారం రాత్రి నారాయణఖేడ్ నుంచి స్వగ్రామానికి బైక్‌పై బయల్దేరాడు. ఈ క్రమంలో డప్పూరు చౌరస్తా వద్ద నిలిపిన ఉన్న బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ చెప్పారు. మృతిని బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు

నష్టపరిహారం చెల్లించాకే భూముల జోలికి రావాలి

- స్పష్టం చేసిన నిమ్జ్ భూ బాధితులు
- భూములను పరిశీలించిన ట్రైయినీ కలెక్టర్ మనోజ్

నవతెలంగాణ-ఝరాసంగం



నిమ్జ్ (జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి) ఎల్గోయి గ్రామంలో గల కొన్ని ప్రభుత్వ సర్వే నెంబర్లలోని భూములకు ఇప్పటివరకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించ లేదని.. నష్టపరిహారం చెల్లించకుండా భూముల్లోకి రావద్దని గ్రామస్తులు హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాలతో నిమ్జ్ ప్రతి పాదిత ప్రాంతంలో గల పలు సర్వే నెంబర్లలో ఉన్న భూమ లను పరిశీలించడానికి ట్రైయినీ కలెక్టర్ మనోజ్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రథన్రాథోడ్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రాజు, ఆర్డీఓ రాంరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి వెళ్లారు.ముందుగా ఛీలెపల్లితండాలో గల సర్వే నెంబర్ 117,120లోని భూము లను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు.తండా వాసులు మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ తాండాలో ఒక్కో కుటుం బంలో నాలుగు నుంచి ఐదు కుటుంబాలు ఉమ్మడిగా ఉన్నా యన్నారు. ఇప్పటికే తాము వ్యవసాయం చేసుకునే.. నీటి సాగు గల భూములను ప్రాజెక్టుకు అప్పగించామన్నారు. తమకు మిగిలింది ఈ ఐదు, పది గుంటల భూమి కల్లా లుగా, పశువుల కొట్టాలుగా వినియోగిస్తున్నామన్నారు. అధి కారులు స్పందించి తమ పిల్లల భవిష్యత్తు కోసం ఈ సర్వే నెంబర్లోని భూమిని మినహాయించి నిమ్జ్ బౌండ్రీని ఫిక్స్ చేయాలని కోరారు. అక్కడి నుంచి ఎల్గోయి గ్రామానికి వెళ్ళి ప్రాజెక్ట్‌లో సేకరించిన పలు సర్వేనెంబర్లపై ఆరా తీశారు. గ్రామస్తులు సర్వే నెంబర్ 125లో గత కొన్నేండ్లుగా పట్టా సర్టిఫికెట్లు, రికార్డులు ఉండి కబ్జాలో ఉన్నప్పటికి తమకు నష్ట పరిహారం అందించలేదని ట్రెయినీ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 54,125 సర్వే నెంబర్లో దివంగత మాజీ పీఎం మన్మోహన్ సింగ్ పట్టాలు ఇచ్చిన భూములకు పరి హారం అందించలేదని గ్రామస్తులు అధికారులతో వాపో యారు. నూతన పాస్‌పుస్తకాల జారీ కోసం ఆన్లైన్లో దరఖా స్తులు చేసినప్పటికీ స్థానిక తహసీల్దార్ వాటిని పరిశీలిం చడ ం లేదని కోరారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించే వరకు అధికారులు తమ భూములలోకి రావొద్దన్నారు. ఏడా కుల పల్లి గ్రామ శివారులోని ఓ ప్రైవేటు ఫామ్‌హౌస్‌లో స్థానిక తహసీల్దార్ ఏర్పాటుచేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. వారి వెంట తహసీల్దార్ తిరుమలరావు,డీటీ యాసీన్, ఆర్ఐ రామారావు,సర్వేయర్ నర్సిములు తదితరులు ఉన్నారు.

ఏకసభ్య కమిషన్ నివేదిక అభినందనీయం

నవతెలంగాణ-రామచంద్రాపురం



సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్.. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదిక సమర్పించడం అభినందనీయమని బీహెచ్‌ఈఎల్ తెలం గాణ షెడ్యూల్డ్ కాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ అన్నారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగానే నేడు ఎస్సీ వర్గీకరణ జరిగిందని కొనియాడారు. కాగా ఏకసభ్య కమిషన్ నివేదికతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అను కూలంగా వర్గీకరణకు సానుకూలంగా స్పందించి ప్రకటన చేయడం శు భ పరిణామన్నారు. కాగా ప్రభుత్వం చేసిన వర్గీకరణ కేటగిరీలు ఏబీసీలో చేర్చిన కులాల విధానం న్యాయంగా జరగలేదన్నారు. జనాభా ప్రాతిపదికన చూసిన, వెనుకబాటు తనం చూసినా గానీ బి కేటగి రిలో 11 శాతం ఇవ్వాల్సి ఉండగా తొమ్మిది శాతం ప్రకటిం చడం సరైనది కాదన్నారు. ఏ కేటగిరీలో అత్యంత వెనుక బాటు తరగతికి చెందిన వారు ఉండాల్సి ఉండగా ఏ కాటగిరిలో కొన్ని అభివృద్ధి చెందిన కులాలను చేర్చడం బాధాకరమ న్నారు. తక్షణమే ఏ కేటగిరీలో అత్యంత వెనుక బాటు గురైన వారికి మాత్రమే చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా 15 లక్షల జనాభా ఉన్న సి క్యాటగిరికి ఐదు శాతం కల్పించి నప్పుడు, 32 లక్షలు కలిగి ఉన్న బి కేటగిరీకి 11 శాతం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మరోసారి ఏబీసీ కేటగిరీలను పరిశీలించి న్యాయంగా సవరణ చేయాలని పిలుపునిచ్చారు.

జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను ఎస్సీలకు కేటాయించాలి

నవతెలంగాణ-కొండాపూర్



త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నగారా వెలువడునున్న సందర్భంగా కొండాపూర్ మండలంలో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోరుకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. రిజరే ్వషన్లు ఏ విధంగా ఉంటాయని అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇక్కడ గత 20 ఏండ్ల నుంచి జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో ఎస్సీలకు అవకాశం రాలేదని.. ఈసారి కచ్చితంగా రెండు పదవులను ఎస్సీలకు రిజర్వ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల రవి డిమాండ్ చేశారు. త్వరలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు. అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా రిజర్వేషన్లను చట్టబద్ధంగా చేపట్టాలని కోరారు.

ప్రభుత్వాసుపత్రిలో అక్రమ వసూళ్లు

- డెలివరీకి తప్పనిసరిగా పైకం ఇవ్వాల్సిందే.. లేదంటే వేరే ఆసుపత్రికి మార్చాల్సిందే
- ఈ అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కొండాపూర్



కొండాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీ చేయాలంటే తప్పనిసరిగా డబ్బులు చెల్లించాల్సిందేనని.. అలా అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన వారి దగ్గరి నుంచి సిస్టర్స్, అటెండర్స్అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నా రన్నారు. ఇటీవలే కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ తన కూతురు డెలివరీ కాగా.. ఆమె వద్ద నుంచి రూ.3000 డిమాండ్ చేశారు. అయితే తనవద్ద రూ.2500 మాత్రమే ఉన్నాయని పసిపాపని ఇవ్వండి అని అడగ్గా.. రూ.3000 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారన్నారు. డబ్బులు లేకుండా ఎందుకు వస్తారు? ప్రైవేటు ఆసు పత్రికి వెళితే రూ.50 వేలకు పైగా పెట్టుకుంటారు కదా అంటూ హేళనగా మాట్లాడారని ఆరోపించారు. దాంతో ఆ మహిళ ఇంటికి వెళ్లి డబ్బులు తెచ్చి రూ.3000 ఇచ్చిన తర్వాతనే.. ఆ బేబీని ఆమెకు అంద జేశారన్నారు. ఇంత ఘోరంగా పేదల నుంచి డబ్బులు వస ూలు చేయడం దుర్మార్గమన్నారు. బాబు పుడితే రూ.5000, పాప పుడితే రూ.3000గా వసూళ్లకు పాల్పడు తున్నార న్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికై నా స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న సిస్టర్లు, అటెం డర్లని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.రాజయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బాబురావు, సీపీఐ(ఎం) నాయకులు అర్జున్, శివ త దిత రు లు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టి, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ రామచంద్రాపురం డివిజన్ కార్యాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు మహీన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖేష్ గౌడ్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు, రామచంద్రాపురం టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, తెల్లాపూర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ ్యక్షులు అరుణ్ గౌడ్ , పీటర్, ఇలేశ్ యాదవ్, శ్రీకాంత్, శాంతమ్మ, రాంజీ, రాకేష్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఘనంగా 540 వా ఉర్సె షరీఫ్ ఉత్సవాలు

నవతెలంగాణ-కొండాపూర్

మండలం పరిధిలోని అలియా బాద్ గ్రామంలో మూడ్రోజుల నుంచి (540 వా షరీఫ్)ఉర్స్ ఉత్సవాలు తాజామాజీ సర్పంచ్ ఫయాం ఆధ్వ ర్యంలో ఘనంగా కొనసాగుతు న్నాయి. ఈ ఉత్సవాలకు బుధవారం ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు సాయినాథ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మ్యాకం విటల్, గోవర్ధన్ రెడ్డి, నసిరు ద్దీన్, ఉపసర్పంచ్, పోచయ్య, గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చేరిలా అంగన్వాడి కేంద్రంలో బుధవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ దేవలత, లక్ష్మీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు అదనపు ఆహారంతో పాటు పాలు గుడ్డు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాలన్నారు. అక్కడున్న గర్భిణీలు బాలింతలతో ఏఎన్ఎం అనిత మాట్లాడారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో అందించే అదనపు ఆహారంతో పాటు పాలు గుడ్డు ఇక్కడే భుజించాలని సూచించారు. వారం వారం సబ్ సెంటర్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శ్రీజ ఆశా వర్కర్ మంజుల గర్భిణీలు బాలింతలు ఉన్నారు.

అక్రమంగా చెట్లు నరికిన వారిపై ఫిర్యాదు



నవతెలంగాణ-శివ్వంపేట

కౌలుకు చేస్తున్న పొలంలో ఉన్న చెట్లను అక్రమంగా నరికి వేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కైలాస్ రాంచంద్రం గుప్తకు చెందిన 5 ఎకరాల వ్యవసాయ పొలాన్ని ఇదే గ్రామానికి చెందిన పెంటం సత్తయ్య గత కొన్నిరోజులుగా కౌలుకు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సత్తయ్య కౌలుకు చేస్తున్న పొలంలో ఉన్న వేప, అల్లనేరడు, వివిధ రకాలకు చెందిన ఇతర 20 చెట్లను మంగళవారం రాత్రి నిరంజన్ రెడ్డి అక్రమంగా పొలంలోకి ప్రవేశించి కోత మిషన్ సహాయంతో కోసేసినాడని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా చెట్లను నరికి వేసిన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సత్తయ్య చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన కే సంధ్యకు రూ.41 వేలు, డి ఎల్లవ్వకు రూ.24 వేలు, పి శంకరయ్యకు రూ.15 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాధితులకు మండల కేంద్రంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. పేదలకు నిరుపేదలకు ఈ పథకం ఎంతో అసరవుతుందన్నారు. చెక్కులను మంజూరు చేయించినందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజ మహేందర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నసీరుద్దీన్, వై వెంకటేశం, మోహన్ రెడ్డి, అబ్బా రెడ్డి, రాజేందర్ గౌడ్, భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ లెక్చరర్ సుధారాణికి డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్‌లో భౌతిక శాస్త్ర అధ్యా పకురాలు సుధారాణికి రాజ సాన్‌లోని జగదీష్ ప్రసాద్ జబ్బర్మల్ టిబ్రేవాలా విశ్వవి ద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. డాక్టర్ నితిక చౌదరి పర్యవేక్షణలో ఎ స్టడీ ఆన్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఆర్గానిక్ అండ్ సెమీ ఆర్గానిక్ క్రిస్టల్స్ అండ్ ఇట్స్ గ్రోత్ అనే అంశం పైన చేసిన పరిశోధ నకుగాను డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్టు తెలిపారు. అలాగే ఇటీవల సెట్ అర్హత సాధించిన కామర్స్ అధ్యాపకులు రఫీక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమా వేశంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గణపతి, డాక్టర్ వామనమూర్తి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ అరుంధతి, హరిత, అధ్యాపకులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

సైబర్ నేరాల పట్ల విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండా లని ఏఎస్ఐ లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఎస్ఐ టీంతో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ రిసీవ్ చేయకూడదని, లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కు కాల్ చేసి రక్షణ పొందాలని సూచించారు. అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ-చిన్న శంకంపేట

మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌ను మెదక్ ఆర్డిఓ రమాదేవి బుధవారం పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు డిజిటల్ ప్రక్రియ పరిశీలన

- జిల్లా వ్యవసాయ అధికారిలి



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పంట నమోదు ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపడుతుంది. బుధవారం మండలంలో వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే స్థితి గతులను జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ విన్సెంట్ క్షేత స్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ పంట నమోదు వల్ల ప్రభుత్వానికి రైతులకు వడ్ల కొనుగోలు, కావల్సిన ఎరువులు లాంటి తదితర అంశాలపై అవగాహన కలుగుతుందన్నారు. తద్వారా రైతులకు వ్యవసాయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లు చేయడానికి వీలు కలుగుతుందని తెలిపారు. ప్రతి రైతు తమ పంటను వ్యవసాయ అధికారుల వద్ద తప్పక నమోదు చేసుకోవాలని, ప్రస్తుతానికి మండల కేంద్రమైన నార్సింగితో పాటు శంఖాపూర్, జప్తి శివునూరులలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ పర్యవేక్షణా కార్యక్రమంలో ఏ.ఓ టెక్ వందన, నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణలు పాల్గొన్నారు.

తప్పుల తడకగా కుల గణన నివేదిక

- మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ ప్రభుత్వ కుల గణన నివేదిక తప్పుల తడక అని తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి మండి పడ్డారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనపై తమకు నమ్మకం లేదని, బీసీల జనాభా 1.8 కోట్ల నుంచి 1.6 కోట్లకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. ఎన్నికలలో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామి చేస్తామని రోజుల తరబడి నిర్వహించిన సర్వే తప్పుల తడకగా ఉందని, బీఆర్ఎస్ హయాంలో ఒక్క రోజులోనే రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించి వంద శాతం సర్వే పూర్తి చేసి, ఎలాంటి తప్పులు లేకుండా నివేదికను అందజేశామని గుర్తు చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో తమ బ్రతుకులు మారుస్తారన్న ఆశతో ప్రజలు అధికారాన్ని కట్టబెడితే సర్వేలు, దరఖాస్తులు అంటూ కాలయాపన చేయడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేట జెడ్పీహెచ్ఎస్ ముందు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పాఠశాల ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండడంతో పాఠశాల ముందు నుంచి వచ్చేపోయే వాహనాలు కనబడేవని, గత ప్రభుత్వ హయాంలో "మన ఊరు - మన బడి" పథకంలో పాత ప్రహరీ పూర్తిగా తొలగించి నూతనంగా ఎత్తుగా ప్రహరీ గోడను నిర్మించడం జరిగినది. అప్పటి నుంచి పాఠశాల ముందు నుంచి వచ్చిపోయే వాహనాలు కనబడకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారి నుంచి శివ్వంపేట గ్రామంలోకి గల ప్రధాన రహదారి రెండు వరసలుగా సీసీ రోడ్డు నిర్మాణం విస్తరించి ఉండడం, పాఠశాల గేటు ముందు నుండే అల్లీపూర్, రత్నాపూర్, కొత్తపేట, పిల్లుట్ల, లింగోజీగూడ, పలు గిరిజన తాండలకు రోడ్డు సౌకర్యం ఉండటంతో వాహనాలు అతి వేగంగా వచ్చినప్పుడల్లా ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నుంచి విద్యార్థులు లోపలికి వెళ్ళేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు ఏమవుతుందోనని భయంతో రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే విద్యార్థులు కూడ ఈ రోడ్డు గుండానే వెళ్లాల్సి ఉంటుందని స్థానికులు తెలిపారు. ప్రమాదాల నివారణకు లైబ్రరీ ముందున్న శివాజీ విగ్రహం పక్కన ఒక స్పీడ్ బ్రేకర్, పాఠశాల గేటుకు సమీపంలో మరో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాలల నిరసన



నవతెలంగాణ-తూప్రాన్

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ తూప్రాన్ పట్టణంలో బుధవారం మాలలు నిరసన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు భాగాలుగా చేస్తూ శాసనమండలిలో మంగళవారం ఆమోదించిన నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల అశోక్ ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు వర్గీకరణపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే శ్రీనివాస్, పసుల నర్సింగరావు, కొరబోయిన ప్రవీణ్ కుమార్, మన్నే రవీందర్, మొడబోయిన ఎల్లం, పర్స పోచేందర్ అఖిల్ చిట్టిమిళ్ల అనిల్ కుమార్, చిట్టిమిళ్ల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

మధ్యాహ్న భోజనాన్ని పగడ్బం దీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మెదక్ మండలం పాతూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ ఆర్డీవో రమాదేవితో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నాన్ని పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియో గించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటా నికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థు లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసా గించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ఐ లక్ష్మణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే ప్రభుత్వ సహకారం

- సీనియర్ నాయకులు నవీన్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నుంచి అందించే సహకారమే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. మండలంలోని సికింద్లాపూర్, రాములు తండా, చిన్నగొట్టిముక్ల, తిమ్మాపూర్, చెంది, శివ్వంపేట గ్రామాలకు కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో నవీన్ గుప్త ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2.81 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జెడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు బుధ వారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ప్రజారోగ్యం కొరకు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తోందన్నారు. చెక్కులు మంజూరు చేయించిన రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, నాయకులు వారాల గణేష్, కములయ్యగారి వెంకటేష్, ఇసారపు రాజుగౌడ్, వజ్జ శ్రీనివాస్, బిస్కుంద నగేష్, సురేందర్ రెడ్డి, ఆచారి, ప్రభు లింగం, ఒర్రె మల్లేష్, మైనార్టీ నాయకులు షేక్ అలీ, లస్కర్ ఆంజనేయులు, ఇసుగారి అరుణ్, రాసుపల్లి నర్సిములు, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డంపుయార్డు నిర్మాణాన్ని అడ్డుకుంటాం

- మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్



నవతెలంగాణ-శివ్వంపేట

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, జీహెచ్ఎంసీ పోలీసుల పహారాలో అక్రమంగా నిర్మిస్తున్న డంపు యార్డు నిర్మాణాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు తప్పకుండ అడ్డుకుంటామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్ శివారులో అక్రమంగా డంపు యార్డు నిర్మాణం మోసపూరితమని, పచ్చని పల్లెల్ని, పంట పొలాలను, గ్రామాలను పూర్తిగా కలుషితం చేయడానికే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. అక్రమ డంపు యార్డు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి వెళ్లిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డంపింగ్ యార్డు నిర్మాణం జరిగితే నర్సాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలలో పూర్తిగా గాలి, నీరు, పరిసరాలు పూర్తిగా కలుషితమవడమే కాకుండా ప్రజలు అనారోగ్యం బారిన పడి భావి తరాలకు ఇబ్బందులు తప్పాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అఖిలపక్షం తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసి అక్రమ డంపు యార్డు నిర్మాణాన్ని నిలుపుదల చేసే వరకు ప్రభుత్వంపై పోరాడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బోల్ల భారతి బిక్షపతి, ఏనుగు సుధాకర్ రెడ్డి, నాయకులు బోల్ల ఆంజనేయులు, రాంచంద్రం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను సమకూరుస్తా

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూరుస్తానని జిల్లా గ్రంథాల సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వెల్దుర్తి గ్రంథాలయ శాఖ భవనాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భవాని, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రంథాలయమంటే పుస్తకాల భండాగారమన్నారు. గ్రంథాలయం సరస్వతి దేవి ఆలయంతో సమానమన్నారు. పాఠకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి స్టడీ మెటీరియల్ అందజేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. విద్యార్థులకు, పాఠకులకు అవసరమైన పుస్తకాలను రాసి ఇచ్చినట్లయితే తాను పూర్తిస్థాయిలో సమకూరుస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పాత గ్రంథాలయం నుంచి వారం రోజుల్లోగా కొత్త గ్రంథాలయంలోనికి మార్చామన్నారు. మంచి మంచి మేధావులు విద్యావేత్తలు గ్రంథాలయాల్లోనే చదివి జ్ఞానాన్ని ఆర్జించడం జరిగిందన్నారు. గ్రంథాలయంలోనే ఏకాగ్రతగా ఉండి అన్ని పుస్తకాలను చదువుకోవడం వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తలారి మల్లేష్ శేఖర్ గౌడ్ కృష్ణ గౌడ్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ వెల్దుర్తి గ్రంథాలయ శాఖ లైబ్రేరియన్ స్వామి పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భవానికి సన్మానం



నవతెలంగాణ -వెల్దుర్తి

నూతనంగా ఎన్నికైన మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సన్మానించారు. జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డితో కలిసి కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి తలారి మల్లేష్‌లు భవానిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడారు. గతంలో తాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా ఉండి సభ్యత నమోదు కార్యక్రమంలో కీలకపాత్ర పోషించానన్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఏ విధంగా ఎన్నిక చేస్తారో అదే విధంగా తనను జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీ త రావు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకు ల సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. మండలాల్లో గ్రామాల్లో పర్యటించి సభ్యత నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సభ్యత నమోదుకు మండలంలో రూ.100, గ్రామాల్లో రూ.50ల చొప్పున సభ్యత నమోదు చేయించాలన్నారు. సభ్యత నమోదును బట్టి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పరిగణలోనికి తీసుకొని మండల, పట్టణం జిల్లా కార్యవర్గంలో చోటు తప్పకుండా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాస్ల మల్లేష్ ముక్తాబై కిష్టా గౌడ్ యాదగిరి మైసయ్య కిష్టయ్య రాములు తదితరులున్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణానికి స్థల పరిశీలన

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



నవతెలంగాణ-మెదక్

కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్ పట్టణం పాతూరులో మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, తహశీల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతూరులో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించామని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తూప్రాన్‌కు చేరిన కాళేశ్వరం జలాలు

- పొంగిపొర్లుతున్న తూప్రాన్ కిష్టాపూర్ హల్దీవాగు



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండపోచమ్మ సాగర్‌లోకి వచ్చిన నీటిని ఇరిగేషన్ శాఖ అధికారులు యాసంగి పంటలకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో గేట్లు తెరిచారు. దీంతో కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీవాగులోకి నీటి ప్రవాహం కొనసాగుతున్నది. తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ డ్యామ్ హల్దివాగులో కాళేశ్వరం జలాలతో పొంగిపొర్లుతున్నది. అలుగు పారుతున్న కిష్టాపూర్ డ్యామ్‌ను మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిల సహకారంతో కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని వదిలినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-మెదక్:

2025-2026 సంవత్సరానికిగాను మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్టు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, పురం వెంకటనా రాయణలు తెలిపారు. ఈ నెల 9న నామినే షన్‌లు స్వీకరించి పరిశీలిస్తామన్నారు. 10వ తేదీన ఉపసం హ రణకు అవకాశం ఉంటుందని పోలింగ్ నిర్వహి స్తామన్నారు. అదేరోజు ఫలితా లను ప్రకటిస్తామని పేర్కొ న్నారు. పోటీ చేసేవారు ఐదు సం వత్సరాల నుంచి ఆర్య వైశ్య మహాసభలో జీవితకాల సభ్యు నిగా ఉండాలని పేర్కొ న్నారు. ఆర్యవైశ్య మహాసభ నిబంధ నలు పాటించాలని వారు సూచించారు.

ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్

నవతెలంగాణ-మెదక్

బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు రాజీనామా చేయాలని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్ డిమాండ్ చేశారు బుధవారం ఆయన స్థానిక గుల్షన్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలసినా పట్టించుకోలేదని దుయ్య భట్టారు, 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఫలితం శూన్యమన్నారు. రాజకీయాలకతీతంగా మోడీపై యుద్ధం ప్రకటించాలన్నారు.

ఘనంగా తిరుమల స్వామి రథోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులోని తిరుమల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ఈ రథోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి మాట్లాడుతూ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు రథము గుడి చుట్టూ రథం ఊరేగింపు నిర్వహించామన్నారు. గోవింద గోవిందా అంటూ ఏడుకొండలవాడా వెంకటరమణ అంటూ భక్తులు నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాజ రమేష్, సిహెచ్ ఎల్లా గౌడ్, వెంకట రామ్మోహన్ శర్మ, తుమ్మల రమేష్ , కాకి రాజయ్య పెద్దపైడి రాజరెడ్డి, వడ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపి చికిత్సాలయాల పరిశీలన



నవతెలంగాణ-వెల్దుర్తి

ఆర్ఎంపి పిఎంపి చికిత్సాల యాలు పరిశుభ్రంగా ఉండాలి అని జిల్లా డెమో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్ఎంపి పి.ఎం.పి చికిత్సాలయాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి చికిత్సాలయాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఆర్ ఎంపి పిఎంపీలు ఇంజక్షన్ల ను ఇవ్వడానికి వీలు లేదన్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని వారికి సూచించారు. ఇక ముందు ఎవరైనా ఇంజక్ష న్ ఇచ్చినట్లు తన దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

21న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఆరో మహాసభలు

- ఎస్‌ఎఫ్‌ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఆరవ మహాసభలు ఈ నెల 21, 22న జరుగుతాయని, 21న జరిగే బహిరంగ సభను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను కోరారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఐటీఐ కాలేజీలో నూతన కమిటీలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22న విద్యారంగా సమస్యలపై చర్చలు, అలాగే నూతన కార్యకలాపాలపైన చర్చలు జరుగుతాయని తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యల పైన అలుపెరగని పోరాటాలు చేస్తున్నది ఎస్‌ఎఫ్‌ఐ మాత్రమేనన్నారు. రెండు రోజులపాటు జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. నూతన ఐటీఐ కాలేజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ముత్యం, అఖిల్, కమిటీ సభ్యులుగా శశిధర్, జస్వంత్, విష్ణు, కుమార్, సాయి తేజ, రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సిద్దిపేట

4

గురువారం | 06 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

అధికారుల కనుసన్నల్లో మట్టి దందా...కథనానికి స్పందన..

- మట్టిని తవ్వుతున్న జేసీబీ సీజ్
- ఎమ్మార్వో వెంకట్ రెడ్డి
- అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అధికారుల కనుసన్నల్లో మట్టిదందా అనే వార్త బుధవారం ప్రచురితమైన విషయం అందరికీ తెలిసిందే.. కాగా వార్త విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్వో సంఘటన స్థలానికి చేరుకొని మట్టిని అక్రమంగా తోడుతున్న జేసీబీ సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే సహించేది లేదని, మండల పరిధిలో ఎక్కడ మట్టి అక్రమ రవాణా జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మట్టి తరలింపుపై వార్త కథనాన్ని అందించిన నవ తెలంగాణ పత్రికను రావురుకుల గ్రామస్తులతో పాటు, చిన్నగుండవెల్లి గ్రామస్తులు అభినందించారు.

హరీశ్‌రావుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం జనరల్ ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్ కుమారుడి వివాహ పత్రికను బుధవారం మాజీ మంత్రి హరీశ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, ఇటిక్యాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల యాదగిరికి రూ. 37.500 సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

తహసీల్దార్లను కలసిన బీఆర్‌ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్


మర్కుక్ మండల నూతన తహసీల్దారు ప్రవీణ్ రెడ్డి ఇటీవల భాద్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. బుధవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు. తహసీల్దారు కలసిన వారి బీఆర్‌ఎస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు తడసిన అజయ్ రెడ్ తదితరులున్నారు.



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల నూతన తహసీల్దారుగా షేక్ ఆరీఫా ఇటీవల భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను బుధవారం ములుగు మండల బీఆర్‌ఎస్ నాయకులు బాబుయాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



నవతెలంగాణ-మద్దూరు

స్థానిక సంస్థ ఎన్నిక‌ల్లో గులాబీ జెండా ఎగరా లని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగి రి, క్లస్టర్ బీఆర్ ఎస్ నాయకులు శ్రీధర్, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ సిద్ధి రాములు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని దూల్మిట్ట లింగాపూర్ జాలపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వాళ్ళు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ప్రతి గ్రామాన ఎగరాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మా వెంకట్ గౌడు, మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుతో మాలలకు అన్యాయం



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ వర్గీకరణ బిల్లు తో మాలలకు అన్యాయం జరుగుతుందని మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీర పు ఎల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను మాల మహానాడు ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలందరూ ఐక్యంగా మన హక్కుల కోసం, మన రిజర్వేషన్ కోసం పోరాటం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ లు అల్లిబిల్లి నరసింహారావు, గూడమల్ల సత్తయ్య, సామాజిక ఉద్యమకారుడు కోదాటి శ్రీనివాస్, పోతుల మోహన్, మాల మహానాడు ప్రచార కార్యదర్శి గుడిసెల దేవదాస్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ రెండో వార్డు కమిటీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ క్యాసారం రెండో వార్డు కమిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా కప్ప భాస్కర్‌ను నియ మించినట్లు బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రాజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండవ వార్డులో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కప్ప భాస్కర్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రెండవ వార్డు అధ్యక్షునిగా తనను నియమించిన మోహన్ అన్నకి రాజిరెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని యాదగిరికి, మల్లారెడ్డికి, గోపాలరావు పంతులుకు,సయ్యద్ బాబాకు, నాయకులుకుహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

11న ఇసుక వేలం

నవతెలంగాణ-నంగునూరు : అక్రమంగా, ఏలాంటి అనుమతి లేకుండ రవాణా చేస్తున్న ఇసుకను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిల్వ యుంచబడిన ఇసుకను ఈ నెల 11న వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జి.సరిత తెలిపారు. నంగునూరు మండలంలోని పరిధిలో వివిధ ప్రాంతాలలో (26 ట్రాక్టర్ ట్రిప్పులు ఇసుక) ఇసుక అక్రమంగా, ఏలాంటి అనుమతి లేకుండ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకొని, అట్టి వాహనాలలో గల ఇసుకను తహశీల్దారు కార్యాలయమునకు అప్పగించగా అట్టి ఇసుకను కార్యాలయ ఆవరణలో నిల్వ యుంచడం జరిగిందని పేర్కొన్నారు. నిల్వ యుంచబడిన ఇసుకను బహిరంగ వేలం వేయుటకు గాను ఈ నెల 11న (మంగళవారం) ఉదయము 11.30 గంటలకు తహసీల్దారు కార్యాలయం, నంగునూరు వద్ద వేలం వేయబడుతుందని తెలిపారు.

ప్రతి రైతుకు భరోసా

నవతెలంగాణ-గజ్వేల్ : ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మున్సిపల్ పరిధిలో ప్రతి రైతుకు, నిరుపేదలకు అందుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో పథకాలన్నీ కార్యకర్తలకే అందినట్లు ఆరోపించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

సొంత నిధులతో ఛానల్ పిడర్ రిపేరు పనులు

నవతెలంగాణ-తొగుట

చెరుకు శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో ఛానల్ పిడర్ రిపేరు పనులు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ కూడవెల్లి వాగు నుంచి జప్తి లింగారెడ్డిపల్లి తుంగ చెరువు కాల్వపూడిక మట్టితో నిండిపోయింది. ఈ విషయం కాంగ్రెస్ దుబ్బాక నియోజ కవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో విన్నవిం చడం వల్ల ఆయన స్పందించి తన సొంత నిధులతో కాలువ పూడిక తీత పనులు ప్రారంభించారు. అనంతరం కూడవెల్లి వాగు నుంచి పిడర్ ఛానల్ ద్వారా నీటిని విడుదల చేశారు. కొడవల్లి వాగు నుండి జప్తి లింగారెడ్డిపల్లి తుంగ చెరువులోకి, అక్కడి నుంచి అల్వాల, లింగు పల్లి చెరువులోకి నీరు రైతుల పంట పొలాలకు అందుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, నాయకులు అక్కం స్వామి, సిలివేరి రాం రెడ్డి, భూపాల్ రెడ్డి లు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల సబ్సిడీపై కోత విధించడం దుర్మార్గం



నవతెలంగాణ-మద్దూరు

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగంలో ఎరువులు సబ్సిడీ రూ.4 వేల కోట్లు , ఫసల్ భీమాకు రూ.3 వేల కోట్ల కోత విధించడం దుర్మార్గమని సీఐటీయూ మద్దూరు మండల కార్యదర్శి షఫీ మహమ్మద్, తెలంగాణ రైతు సంఘం మద్దూరు మండల కార్యదర్శి బెజాడి మల్లారెడ్డిలు అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు. కానీ దేశంలో మూడు, నాలుగు రాష్ట్రాలకు నిధులు కేటాయిం పులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంకు ప్రత్యేక నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. బడా బాబుల బొజ్జలను మరింతగా నింపేలా మధ్య తరగతి ఉద్యోగులను మభ్య పెట్టేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ప్రమాదకరమైన విధానాలు అమలు జరిపేందుకు మరింత ప్రోత్సాహంగా ఉన్న ఈ బడ్జెట్ను ప్రజలందరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇంత మొండిగా బరితెగించి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న నేపథ్యంలో శ్రామికులు ఇతర ప్రజానికం ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదన్నారు. వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నారదాసు కనకయ్య, జక్కుల ఎల్లయ్య, నరేష్, రమేషు , బాలరాజ్, స్వామి తదితరులు పాల్గొన్నారు

మళ్లీ గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా..

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

30 ఏండ్లుగా పాఠశాలల్లో ఎంఈఓగా విద్యారంగంలో, ఆరేండ్లుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన, మరో మారు అవకాశం ఇస్తే మిగిలిపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ, జేఏసీ, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ జేఏసీ, సుమారు 30 ఉపాధ్యాయ సంఘాల సహకారంతో మరోమారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటున్నట్లు తెలిపారు. కరీంనగర్ లో ఒక సెట్ నామినేషన్ వేశానని తెలిపారు. పాఠశాల నుంచి అసెంబ్లీ వరకు విద్యారంగంపై పూర్తి అవగాహన ఉందని, ఇప్పుడు కొంతమంది కార్పొరేట్ సంస్థల నుండి కుట్రపూరితంగా వచ్చి విద్యారంగంపై, ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలపై ఎలాంటి అవగాహన లేకుండా ఉన్న వారికి అవకాశం ఇస్తే విద్యారంగానికి నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం వెంబడి ఉండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకంగా ఉందని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగణన సర్వే నిర్వహణ పూర్తి చేయడమే కాకుండా కులగణన బిల్లు అసెంబ్లీ ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయడం శుభపరిణామన్నారు. అంతే కాకుండా వర్గీకరణ చట్టబద్ధత సమస్యకు శాశ్వత పరిష్కారం క్యాబినెట్ ఆమోదం తరువాత అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆమోదించడం హర్షణీయమని చెప్పారు. రెండు సున్నితమైన అంశాలను ప్రభుత్వం చారిత్రాత్మక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్దలందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్ పోల్ రెడ్డి నగేశ్, నవీన్, రాజు, గోపి, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి



నవతెలంగాణ-నంగునూరు

అన్ని సౌకర్యాలు, పూర్తి బోధనా సిబ్బంది ఉన్న నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరాలని ఇంచార్జి ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కళాశాలలో ఉన్న సౌకర్యాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉన్నత విద్యా అర్హత కలిగిన బోధన సిబ్బంది తదితర వివరాలు తెలిపారు.ప్రయివేటు కళాశాల కన్నా ప్రభుత్వ కళాశాలలో విద్య బోధన జరుగుతుందని, గతంలో వచ్చిన ఫలితాల గురించి వివరించి ప్రభుత్వం కళాశాలలో చేరాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,కళాశాల అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

420 హామీలకు ఎగనామాలు

- బీఆర్‌ఎస్ జెండా పండుగ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన పాపానికి 420 హామీలకు ఎగనామాలు పెట్టాం ని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్‌ఎస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అలాగే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా తీర్పును ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్‌ఎస్ నాయకులన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను గ్రామాల్లో ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని పార్టీ కార్యకర్తలకు వారు పలు సూచనలు చేశారు. బుధవారం మండలంలోని జేపీ తండా, దర్గపల్లి, బద్దిపడగ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జేపీ తాండలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల సంజీవ్, దర్గపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షుడు అనరాజుల శ్రీనివాస్, బద్దిపడగలో గ్రామ శాఖ అధ్యక్షు డు సుద్దాల రాములు బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ క్యాండిడేట్స్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ మండల ఇంచార్జ్ గుండు భూపేష్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, పీఏసీఎస్ చైర్మెన్‌లు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల దీక్షలో రామకోటి సంస్థకు చోటు

నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతున్నారని రామకోటి రామరాజు తెలిపారు. ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించిందని భద్రాచల దేవస్థానం నుంచి పిలుపు వచ్చిందన్నారు.

వీఆర్‌ఏల అక్రమ అరెస్టులు విడ్డూరం



నవతెలంగాణ-గజ్వేల్

వారసత్వ హక్కుల కోసం పోరాడుతున్న వీఆర్‌ఏలను ప్రభుత్వం అరెస్టు చేయడం విడ్డూరమని వీఆర్‌ఏల సంఘం ప్రతినిధులు అన్నారు. బుధవారం గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం ముందు వీఆర్‌ఏలు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏలు, వారి వారసులు తమ ఉద్యోగాలను ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 81,85 ప్రకారం మిగిలిన 3797 మందికి వారసత్వ ఉద్యోగాలు గురించి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ ఉద్యోగాల కోసం రెవిన్యూ శాఖ మంత్రికి శాంతియుతంగా తమ సమస్యలను చెప్పుకొనేందుకు వెళ్లిన వీఆర్‌ఏలను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. గతంలో ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో ప్రభుత్వ వారి కుటుంబంలో వారసుల నుంచి నో అబ్జెక్షన్ ఎన్‌ఓసి కోరిందని చెప్పారు. కుటుంబ సభ్యులతో ఎన్‌ఓసి తీసుకుంటూ వారసులతో అఫిడవిట్, సర్టిఫికెట్ స్ డీటెయిల్స్ జిల్లా కలెక్టర్కు సమర్పించినట్లు చెప్పారు. ఆ తర్వాత ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారిందన్నారు. జీవో వచ్చి 18 నెలల గడిచిన కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న నియామక పత్రాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. సీఎం, ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు పలుమార్లు వెళ్లిన ప్రభుత్వ స్పందించడం లేదని కాలయాపన చేస్తుందన్నారు. తమపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో వీఆర్‌ఏలు నిరుడు శ్రీనివాస్, లక్ష్మణ్, నరసింహులు, చందు, సుందర్, బిక్షపతి, ఐలయ్య, లక్ష్మి నరసయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహించేందుకు కేసీఆర్ క్రీడలు



నవతెలంగాణ -నంగునూరు

క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు మండల స్థాయిలో కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని, యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి టోర్నమెంట్ లో భాగస్వాములు కావాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లింగం గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ పోస్టర్‌ను బీఆర్‌ఎస్ మండల ఇంచార్జీ గుండు భూపేష్‌తో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, టోర్నమెంట్ లో గెలుపొందిన విన్నర్స్‌కి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండోవ బహుమతిగా రూ.50 వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల యువత క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య, నాయకులు సీహెచ్.జయపాల్ రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని చదవాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ములుగు మండల పరిధిలోని వీపీజే ఫంక్షన్ హాల్‌లో వర్గల్, ములుగు, మర్కుక్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల 10వ తరగతికి చెందిన సుమారు 1200 మంది విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై తగు సూచనలు చేశారు. నేషనల్ అవార్డు విన్నర్, రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మూడు మండలాలలోని ఆయా గ్రామాల పాఠశాలల ఎంఈఓల, సహకారంతో, శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సభ్యుల సౌజన్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని విష్ణు జగతి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి మల్లేశం, కోశాధికారి గంప ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి మొగిలి రాజశేఖర్ రెడ్డి, సభ్యులు, పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య పటిష్టతతో బంగారు భవిష్యత్తు



నవతెలంగాణ-కొండపాక : విద్యా వ్యవస్థలో పునాది ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం లగడారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్థాయిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యమైన విద్యను అందించాలని ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉంటే భవిష్యత్తు లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం ది ఉండదని పేర్కొన్నారు. విద్యార్థి దశ ప్రాథమిక స్థాయి ఎంతో విలువైనదని దానిని సద్వినియోగపరిచి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాల న్నారు. గుణాత్మక విద్యను అందించే కనీస సామర్థ్యాలు పెంపొందిం చాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు ముక్తేందర్ రెడ్డి ఉపాధ్యా యులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం







నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు. బుధవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నదే రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు నివేదిక పెట్టి ఆమోదించడం చారిత్రాత్మకం తీసుకున్నాం న్నారు. రాజకీయ లబ్ధి కోసమే బీఆర్‌ఎస్, బీజేపీ విమర్శలు చేస్తున్నారన్నారు. సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. దేశాన్ని రాష్ట్రాన్ని అన్ని రకాలుగా కొల్లగొట్టిన బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన నివేదిక అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమా ల వేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పా ర్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి,దాసరి శ్రీకాంత్, నాయకులు మంచాల చిరంజీవులు, ఆడెపు నరేంద ర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగ ఉపకులా లకు న్యాయం చేస్తోందని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఏఎంసీ డైరెక్టర్ మచ్చ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం శంకర్, మండల ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్, జెరిపోతుల మధు, ఐలయ్య, కంగండ్ల రాజమల్లు, బోనగిరి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి









నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను పదవి నుంచి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బుధవారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో రెడ్డి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంపై మాట్లాడడం నైతిక హక్కు మీకు లేదని కలిసున్న కులాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం చేయడం సరికాదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ విజయానికి సహకరించినందుకు రెడ్డిల పైన కక్ష సాధించడం సరికాదన్నారు. మీరు చేసిన వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోని క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల రెడ్డి సంఘం నాయకులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు బాపురడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులు మల్లారెడ్డి, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు ముత్యాల బుచ్చిరెడ్డి, సదాశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్: కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ రెడ్డి సంఘం నేతలు మర్కుక్ పోలీస్ స్టేషన్లలో, మర్కుక్ తహసీల్దారు ప్రవీణ్ రెడ్డికి బుధవారం ఫిర్యాదు చేశారు. తమ కులాన్ని దూషించారని, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వరంగల్లులో తీన్మార్ మల్లన్న బీసీ సభను నిర్వహించారని, ఈ సందర్భంగా ఆయన రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రెడ్డి సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్లను కుక్కలతో పోల్చుతూ దూషించారని మండిపడన్నారు. తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. మల్లన్నపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ రెడ్డి సంఘం అధ్యక్షులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, జగదేవపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలకృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాకేత్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట : వరంగల్‌లో ఇటీవల జరిగిన బీసీ యుద్ధబేరి బహిరంగ సభలో శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న రెడ్డిలపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడిన మాటలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి కోరారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత గల పదవిలో ఉండి కూడా రెడ్డిలను అవమాన పరిచేవిధంగా మాట్లాడి నారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారెడ్డి, రాంలింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ముత్యాల దేవేందర్ రెడ్డి, అర్చనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ : రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడుతూ విషం చిమ్ముతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని వెంటనే మల్లన్న పై కేసు నమోదు చేయాలని రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో తీన్మార్ మల్లన్న ఫ్లెక్సీ దహనం చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గత చరిత్రను గుర్తుకు తెచ్చుకోవాలని, పదవి, డబ్బు కాంక్షతో పిచ్చి పట్టిన వాడిలా ప్రవర్తిస్తున్న తీన్మార్ మల్లన్న పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కిష్టా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నారెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యాలను ఆరబోస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని యాసంగిలో పొలాల్లో పండించిన ధాన్యాలైన పొద్దుతిరుగుడు, కంది, ఉలవ పంటలను రోడ్లపై ధాన్యాన్ని ఎండబెట్టే రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ తెలిపారు. మండలంలోని పలు ప్రధాన రహదారులైన మర్కుక్, చేబర్తి, దామరకుంట, తదితర గ్రామాల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టరాదని తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల పగలు, రాత్రి వాహనాలపై వెళ్లే వాహనదారులు ప్రమాదవశాత్తు జారిపడి రోడ్డు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ఉండేందుకు రైతులు చట్టాన్ని అతిక్రమించి రోడ్ల పై ధాన్యాన్ని ఎండ పెడితే ఏమైనా రోడ్డు ప్రమాదం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు ,తదితరులున్నారు

పెళ్లి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేసిన దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

టీపీసీసీ సభ్యులు, బీఎస్ ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం తన కూతురు వివాహానికి హాజరై ఆశీర్వదించాలని సీఎం రేవంత్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. బుధవారం హైదరాబాదులో సీఎం నివాసంలో ఆయనను కలిసి ప్రత్యేకంగా వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, కౌన్సిలర్ సాకి ఆనంద్, రియాజుద్దీన్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం పరిధిలో గల గ్రామల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం తీసినట్లు బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ తెలిపారు. బుధవారం ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు మోసాలు 66 అబద్ధాల్లో ఒకటి అయిన బెల్ట్ షాపులు నియంత్రణ అని చెప్పి నేటికీ గ్రామల్లో బెల్ట్ షాపులుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామాల్లో ఏరులై పారుతున్న బెల్టు షాపుల విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బెల్ట్ షాపుల సమయపాలన సాయంత్రం 5నుండి 10 వరకు పెట్టాలని శాసనసభలో మంత్రి చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, సత్యం,శాతం స్వామి,కూర స్వామి,భీం కుమార్,చాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ స్థాయి పోటీల్లో నవోదయకు రెండో స్థానం



నవతెలంగాణ-వర్గల్

మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగిన 26వ ప్రాంతీయ స్థాయి యూత్ పార్లమెట్ పోటీల్లో వర్గల్ నవోదయ విద్యార్థులు రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానాన్ని గుజరాత్‌కి చెందిన వల్సాడ్ జిల్లాకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈ ఫలితాలను పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ పీటీ ఆచార్య ప్రకటించారు. ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పొందుతారన్నారు. జవహర్ నవోదయ వర్గల్‌కి సంబంధించిన 8 మంది విద్యార్థులను ఎంపిక చేసారు. వారు ఈ సంవత్సరం న్యూఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి చేతులమీదుగా బహుమతులను అందుకుంటారు. వర్గల్ నవోదయ కీర్తిని దేశవ్యాప్తంగా తెలిసేట్టు చేసిన విద్యార్థులకు, విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందానికి విద్యాలయ ప్రిన్సిపల్ దాసీ రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

'లక్షల డప్పులు-వేల గొంతులు' ప్రదర్శన వాయిదా



నవతెలంగాణ-గజ్వేల్

ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన 'లక్షల డప్పులు- వేల గొంతులు' సాంస్కృతిక మహాప్రదర్శనను మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాయిదా పడిందని ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ తెలిపారు. ఉప కులాల ప్రజలు గమనించాలని, ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగ,జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె మహేష్, గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బొంది స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన తోట కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల నూతన తహసీల్దార్‌గా సందీప్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి మండల నాయకులతో కలిసి శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుకూరి లింగం, వల్లల సత్యనారాయణ, ధర్మారం కుమార్, బాలనర్సు, మదారం ఎల్లం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



నవతెలంగాణ-చేర్యాల

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిలు మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి తెలిపారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ కంచుకోట అయిన ముస్త్యాల మేజర్ గ్రామపంచాయతీలో గులాబీ జెండా రెపరెపలాడాలని, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ అన్ని స్థానాలను గెలుచుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జగన్, మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ మేళాకి మంచి స్పందన

నవతెలంగాణ-గజ్వేల్: స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్)లో బుధవారం జరిగిన జాబ్ మేళాకి మంచి స్పందన లభించిందని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాబ్ మేళాలను స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగం టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో సదాశివపేట చెందిన ఎవరెస్ట్ ఆర్గానిక్స్ లిమిటెడ్ వారు పాల్గొన్నట్లు చెప్పారు. గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన 25 మంది అభ్యర్థులు సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్ట్ ఆర్గానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ రాజశేఖర్, సంస్థ హెచ్ ఆర్ ప్రతినిధులు, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ కెప్టెన్ డా. భవాని, తదితరులు పాల్గొన్నారు.


చెరువులో పడి కూలీ మృతి



నవతెలంగాణ-ములుగు

రాణి కుంట చెరువులో పడి కూలీ మృతి చెందిన సంఘటన ములుగు మండల పరిధిలోని బండ మైలారం గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రావణ్ కుమార్ (23) 3వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు. బుధవారం ఉదయం రాణి కుంట చెరువులో శవమై తేలేడంతో స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక అక్రమ నిల్వలు సీజ్



నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ శివారులో ఇసుక అక్రమ నిల్వలను పట్టుకుని సీజ్ చేసినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక అక్రమ నిల్వలను సీజ్ అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొమురవెల్లి: ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోని మంచంతో పాటు కాలిగాయాలపాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గౌరయపల్లిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గౌరయపల్లి గ్రామానికి చెందిన లింగయ్య(75) మంగళవారం మంచంలో పడుకుని అలవాటుగా బీడి వెలిగించగా ప్రమాద వశాత్తు తన మడత మంచం నిప్పు అంటుకుంది. దీంతో శరీరం మంటలలో కాలింది. వెంటనే స్థానికులు గమనించి హైదరబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ లింగయ్య మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తెలంగాణకు ప్రత్యేక బడ్జెట్‌తో
నిధులు కేటాయించాలి



- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ- కొమురవెల్లి

తెలంగాణ విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్‌తో నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపుపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్‌లో వ్యవసాయ రంగంలో ఎరువుల సబ్సిడీ కి రూ. 4 వేల కోట్లు, ఫసల్ భీమా కు రూ.3 వేల కోట్ల కోత పడిందన్నారు. దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయింపు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారన్నారు. బడా బాబుల కడుపులు నింపేలా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని మండిపడ్డారు. మధ్య తరగతి ఉద్యోగులను మభ్య పెట్టేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ప్రమాదకరమైన విధానాలు అమలు జరిపేందుకు మరింత ప్రోత్సాహంగా ఉన్న ఈ బడ్జెట్ ను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇంత మొండిగా బరితెగించి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న నేపథ్యంలో శ్రామికులు ఇతర ప్రజానికం ఐక్యంగా పోరా టాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదన్నారు. వ్యవసాయ రంగంకు, ఉపాధి హామీ పథకంకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిల్లి బాలకిషన్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, నాయకులు మేకల కృపాకర్, అరుట్ల రవీందర్ ,తాడూరు నరేష్, కర్రోళ్ల ఎల్లయ్య, కానుగుల రాజు, దయానంద్, బొడిగం రామ్ రెడ్డి, శ్రవణాచారి తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు తీర్పును అమలు చేయడంలో
సీఎం చొరవ తీసుకోవాలి

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారా నికి ఇటీవల వచ్చిన హైకోర్టు తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పరిష్కరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల్లో 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు,60 ఏండ్లు దాటిన ఒంటరి వృద్ధులకు ప్యాకేజీలు రాకపోవడంతో నిర్వాసితులు కోర్టుకు వెళ్లి ప్యాకేజీలు ఇవ్వాలని తీర్పు తెచ్చుకుంటే వాటిని గత ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. నిర్వాసితుల పక్షాన అధికారులు నిర్లక్ష్యం చేసినందుకు వారిని కోర్టు మందలించిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇటీవల ఏటిగడ్డ కిష్టాపూర్, వేములగట్ తదితర గ్రామాలకు సంబంధించిన ఒంటరి మహిళలు, పురుషులు మరోసారి న్యాయం కోసం కోర్టుకు వెళ్లడంతో వారిని కుటుంబముగా గుర్తించి ప్యాకేజీలు, పునరావాస పథకాలు అమలు చేయాలని కోర్టు వారు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామన్నారు. అమలు చేయలేని పక్షంలో ప్రజా కోర్టులో భవిష్యత్తులో శిక్ష తప్పదన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రణీత



నవతెలంగాణ-చేర్యాల

ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రణీత అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఇన్నోవేషన్ పై కొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణ దిశగా యువతలో ఆవిష్కరణ శక్తిని పెంపొందించి వారిలో నవకల్పన శక్తిని వెలికి తీయాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నలుగురు విద్యార్థులు సభ్యులుగా కలిగిన ఒక గ్రూప్ ని ఒక ఆవిష్కరణ చేసే విధంగా ప్రణాళిక చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఎస్. గంగయ్య, సాంకేతిక విభాగం డి.నరేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11న ఆర్టిజన్ కన్వర్షన్ యాత్రను జయప్రదం చేయాలి

- యూఈఈయూ గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు



నవతెలంగాణ-తొగుట

మెదక్‌లో ఈనెల 11న జరుగు టీవీఏజేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆర్టిజన్ కన్వర్షన్ యాత్రను జయప్రదం చేయాలని యూఈఈయూ గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని మెట్టు సబ్ స్టేషన్‌లో తొగుట సెక్షన్ కమిటీ సమావేశం రాజనాల నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ మెదక్‌లో టివిఏజెఏసి ఆధ్వర్యంలో జరిగే కన్వర్షన్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై పోరాటానికి అందరు కలిసి, యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు ఈ సమావేశం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ నాయకులు శ్రీనివాస్, స్వామి, బాబు బాషా, సదయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పీఏసీఎస్ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్‌లు డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల న్నింటినీ వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ.. కులగణన సర్వే రిపోర్ట్ లో బీసీల సంఖ్యను తగ్గించడం సరైన విధానం కాదని, కులగణన సర్వే పూర్తిగా తప్పుడు సర్వే అని వారు ఆరోపించారు. అధికారంలో రాగానే మాట తప్పి అసెంబ్లీ సాక్షిగా బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం హేయమైన చర్య అని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సమన్వయ కర్త గుండు భూపేష్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్ యూనిట్ టు విభాగాలు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి, సీపీడీసీ సభ్యులు డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జీవ కణాలు నియంత్రణ కోల్పోయి అవిచ్ఛిన్నంగా విభజన చెందడాన్ని క్యాన్సర్ అంటారు. ఆపరేషన్ ద్వారా తొలగించవచ్చని అలా కాకుండా శరీరంలో మిగతా భాగాలలోకి వ్యాప్తి చెందుతూ ఉంటే వివిధ రకాలుగా పిలుస్తామని తెలిపారు. డాక్టర్ సురవి మాట్లాడుతూ క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదని థైరాయిడ్, బ్రెస్ట్ క్యాన్సర్లు, స్టమక్ క్యాన్సర్లు వచ్చినప్పుడు ఆపరేషన్ ద్వారా, ప్రారంభ దశలో ఉంటే రేడియేషన్ తెరపి, కీమోతెరపి ,సర్జరీ మొదలైన పద్ధతులు ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమల క్రిస్టియన్, కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ కస్తూరిబాయ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ టూ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుంది



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుందని మండల సర్పంచ్ల ఫోరం ఉప అధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్ అన్నారు. బుధవారం రాష్ట్ర సర్పంచుల సంఘం జైంట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని చలో సెక్రటేరియట్ వద్ద నిరసన కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్ వద్దకు వెళ్లకుండా పోలీసులు తాజా మాజీ సర్పంచ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్లు కష్ట నష్టాలు ఓర్చుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకొని గత 8 నెలలుగా అనేక రకాలు ఉద్యమాలు చేస్తున్నం పెండింగ్ బిల్లులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది సర్పంచులు బిల్లులు రాక వడ్డీలు పెరిగి పోయి ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇన్ని ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుం దని ఆగ్ర హం వ్యక్తం చేశారు. అయ్యా ముఖ్య మంత్రి, హోమ్ మినిస్టర్ మా బిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆశిస్తున్నామని అన్నారు. అరెస్ట్ అయిన సర్పంచులు తొగుట సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్య దర్శి చిక్కుడు చంద్రం, సిలవేరి జ్యోతి మల్లారెడ్డి, బిక్కనూరి రజిత తదితరులు ఉన్నారు.

వడ్డేపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-రాయపోల్

స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని వడ్డేపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆ పాఠశాల లో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డిఈవో అజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సాత్విక, ఎంఈవో అరుణ్ మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహిం చారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విష యంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. పదో తరగతి చదివే విద్యార్థులు తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, వరప్రసాద్, మోహన్, అనిల్ కుమార్, ఇంద్రసే నారెడ్డి, కరుణాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల గొంతుకగా పనిచేస్తా

- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్

నవతెలంగాణ-గజ్వేల్

టీచర్ ఉద్యోగంలో ప్రవేశించినప్పటి నుంచి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్నారని, వారిని నిలువరిద్దామన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గత 36 ఏండ్లుగా నేను పూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా ముందుకు వస్తున్నానన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయులు ప్రలోభాలకు లొంగ కుండా, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు అశోక్ కుమార్ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన









నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మైలారం గ్రామ పాఠశాలలో సైబర్ జాగురుకత దీవాస్ సందర్భంగా గౌరారం పోలీసులు విద్యార్థలకు అవాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఎస్సై కరుణాకర్ రెడ్డి మాటా ్లడుతూ..బిట్ కాయిన్, డిజిటల్ అరెస్ట్, వంటి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకు సంబంధిత లావాదేవీలను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్స్‌లో లోన్ తీసుకోవద్దు, మన ఫోన్‌కి వచ్చే ఓటీపీలను ఇతరులకు షేర్ చేయవద్దు, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులను ఓపెన్ చేయవద్దని విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పోలిసు సిబ్బంది, ఉపాధ్యా య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. కొండపాకలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ వినియోగంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతు న్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామాల్లో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: మనిషి మనుగడా టెక్నా లజీతో ముడిపడి ఉందని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు సూచించారు. బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం "కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాల తొగుట' విద్యార్థినులకు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి, తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్‌లకు రెస్పాం డ్ కావద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరస్తుల వలలో చాలామంది ఉద్యోగస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ పోలీసులు సైబర్ సెల్ కో ఆర్డి నేషన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు, స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురిం చి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

నవతెలంగాణ-మర్కుక్: సైబర్ జాగ్రూక్త దివాస్‌లో భాగంగా బుధవారం మండలంలోని దామరకుంట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థిని విద్యార్థులకు" ఏఎస్ఐ అమృత్, సిబ్బంది కలసి ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని, ఏటీఎం కార్డు నెంబర్, క్రెడిట్ కార్డు నెంబర్, ఎవరికీ తెలియపరచ వద్దన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు.